ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 134 శనివారం 17, జనవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## వరంగల్‌లో భూ భారతి కుంభకోణం

15 మంది అరెస్టులు, పరారీలో 9 మంది
తప్పుడు సమాచారం ఉపయోగించి స్కామ్
రూ. కోటి విలువైన పత్రాలు స్వాధీనం



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణలో భూక్రమణాన్ని తప్పుడు రిజిస్ట్రేషన్ల ద్వారా మోసపూరితంగా నిర్వహించిన కేసులో సంచలనం సృష్టించింది. వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపినట్టు, ఈ కేసులో ఇప్పటివరకు 15 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అదనంగా, మరో 9 మంది నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు.

పోలీసుల వివరాల ప్రకారం, ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండు పేర్లు గుర్తించబడ్డాయి. వీరు, ఇతర సహచరులతో కలిసి, జనగామ మరియు యాదాద్రి జిల్లాల్లో గతంలో అనేక అక్రమ రిజిస్ట్రేషన్లను నిర్వహించారు. ప్రత్యేకంగా యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ భూ సమాచారాన్ని

..మిగతా 2లో

## అక్రమ షెడ్లకు కేరాఫ్ అడ్రస్ దూలపల్లి న్యూ స్టీల్ సిటీ

**టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం...**
**న్యూ స్టిల్ సిటీలో షెడ్ల రాజ్యం**
**క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్లా? లేనట్లా?**
**పుట్టగొడుగుల్లా అక్రమ షెడ్లు.**
**మాకు ఏం తెలియదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు**
**టౌన్ ప్లానింగ్ అధికారులకు సవాల్ విసురుతున్న అక్రమ షెడ్ల నిర్మాణదారులు.**
**అధికారుల మౌనం వెనుక అర్థం ఏమిటి?**




## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై కీలక ఆదేశాలు

**ఇదే చివరి అవకాశమన్న సుప్రీం కోర్ట్**
**ఆలస్యం చేయొద్దని స్పీకర్‌కు హెచ్చరిక**




## ఇంకెంతకాలం విచారణ?


ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం కోర్ట్
ప్రభాకర్‌రావు ఇంటరాగేషన్‌పై అసంతృప్తి
తదుపరి విచారణ మార్చి 10కి వాయిదా



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు విచారణ విషయంలో దర్యాప్తు సంస్థ తీరుపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతి ఇచ్చామని గుర్తు చేసిన ధర్మాసనం, "ఇంకెంతకాలం విచారణ కొనసాగిస్తారు? ఈ కేసులో ఇంకా ఏమి మిగిలింది?" అంటూ ప్రశ్నించింది. ప్రభాకర్‌రావు

..మిగతా 2లో



## ఆదిలాబాద్ అభివృద్ధి చేస్తా

**పాలమూరు జిల్లాకు సమానంగా నిధులిస్తాం**
**రాష్ట్రం కోసమే కేంద్ర పెద్దలను కలుస్తున్నా**
**జల్ జంగల్, జమీన్ కోసం ఆదిలాబాద్ పోరాటం**
**గత ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదు**
**కేసీఆర్ చేసిన అప్పుల భారం ప్రజలపై పడింది**
**ప్రజల సంక్షేమం కోసం రాజకీయాలు పక్కన పెడతాం**
**నిర్మల్ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు పాలమూరు జిల్లాకు సమానంగా నిధులు మంజూరు చేస్తామన్న హామీతో నిర్మల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలకు ప్రసంగించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం సభను ఏర్పాటు చేశారు.సీఎం మాట్లాడుతూ, "నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే నేను ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టాను. ఆదిలాబాద్ జిల్లా పౌరుషానికి ప్రసిద్ధి గల ప్రాంతం. 'జల్, జంగల్, జీమీన్' మంత్రాలతో కుమురం భీం పోరాడారు. అయితే ఈ జిల్లాలో న్యాయమైన అభివృద్ధి జరగలేదు" అన్నారు.అతను ప్రత్యేకంగా బాసర ప్రాంతంలో

..మిగతా 4లో

## సికింద్రాబాద్ పేరుపై కుట్ర జరుగుతోంది

**మాజీ మంత్రి తలసాని ఆరోపణలు**
**నేడు భారీ ర్యాలీకి పిలుపు**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

సికింద్రాబాద్ పేరు మార్చేందుకు భారీ కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఈ చర్యలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ ర్యాలీలో సికింద్రాబాద్‌లో ప్రతి ఇంటి నుంచి కనీసం ఒక్కరైనా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం వరకు కొనసాగుతుందని తలసాని వెల్లడించారు. రాజకీయ పార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాలు కూడా ఈ ఉద్యమంలో పాల్గొనాలని

..మిగతా 2లో

## శ్రీరాముడికి బీజేపీ సభ్యత్వం ఉంది

**ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు**
**నిజామాబాద్ పేరు 'ఇందూర్'గా మారుస్తామని వెల్లడి**
**కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడికీ బీజేపీ మెంబర్‌షిప్ ఉందని అరవింద్ వ్యాఖ్యానించారు. దీనిపై అనుమానం ఉంటే వెళ్లి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు సూచించారు. శుక్రవారం అరవింద్ మీడియాతో మాట్లాడారు. నిజామాబాద్‌ను ఇందూర్‌గా పిలవడం వెనుక చారిత్రక ఆధారాలు ఉన్నాయని చెప్పారు. నిజాం ఒక క్రూర పాలకుడని, అలాంటి వ్యక్తి పేరు నగరానికి ఎందుకు ఉండాలని ప్రశ్నించారు. నిజామాబాద్ పేరు మార్చి ఇందూర్‌గా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఏబీవీపీ నుంచి

..మిగతా 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్ రెండో దశ పనుల పురోగతిపై లేఖ రాసిన కేంద్ర మంత్రి**
**మెట్రో రెండో దశ గురించి కేంద్ర మంత్రితో చర్చించానన్న కిషన్ రెడ్డి**
**మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న కేంద్ర మంత్రి**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రవాణా సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా చేపట్టనున్న మెట్రో రెండో దశ నిర్మాణంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక లేఖ రాశారు. ఈ మేరకు తెలంగాణ

..మిగతా 2లో

# వరంగల్‌లో భూ భారతి కుంభకోణం

**మొదటిపేజీ తరువాయి**

తప్పుడు విధంగా ఉపయోగించి, భూమి రిజిస్ట్రేషన్లలో మార్పులు చేసుకున్నారు. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల కారణంగా ఈ మోసాన్ని చేయగలిగారు. ఈ ద్వారా రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయం నష్టపోయింది. నిందితులు తప్పుడు డాక్యుమెంట్లు, ఫేక్ రిజిస్ట్రేషన్లు, సర్వీస్ సెంటర్ల సహకారంతో ప్రభుత్వ ఖాతాల్లోకి వెళ్ళే పద్ధతిని మార్చి మోసం చేశారు.

**పోలీసుల దర్యాప్తు మరియు స్వాధీనం**

పోలీసులు నిందితుల వద్ద నుండి రూ.63.19 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.1 లక్షను సీజ్ చేశారు. ఈ కేసులో అనేక విలువైన ఆస్తులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో కారు, ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, మరియు రూ.1 కోటి విలువైన ఆస్తి పత్రాలు ఉన్నాయి.

**పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు**

పరారీలో ఉన్న 9 మంది నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీసులు బృందాలు ఏర్పాటు చేశారు. వీరు భూక్రమణ, అక్రమ రిజిస్ట్రేషన్ల వంటి మోసాలు చేసిన ప్రధాన నిందితులని పేర్కొన్నారు. సీపీ ప్రకారం, ధరణిభూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు వచ్చే అవకాశం ఉంది.

**ప్రభావం మరియు భవిష్యత్తు దృష్టికోణం**

ఈ కేసు తెలంగాణలో భూక్రమణ, రిజిస్ట్రేషన్లలో తప్పుడు మార్పులు, ఆన్‌లైన్ మోసాలపై ప్రభుత్వాన్ని దృష్టి సారించించింది. భూమి సంబంధిత అన్ని లావాదేవీలు సాఫీగా, పారదర్శకంగా, నేరవిపరిణామం లేకుండా జరగాలని పోలీసులు, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసుతో ప్రజల ముందుకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా, సాంకేతిక పద్ధతుల ద్వారా భూలోక సమాచారాన్ని మరింత సురక్షితంగా ఉంచడానికి చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

**సారాంశం**

* ప్రధాన నిందితులు: బసవరాజు, జెల్లా పాండు.
* ప్రస్తుతం అరెస్ట్: 15 మంది.
* పరారీలో ఉన్నవారు: 9 మంది.
* ప్రభుత్వ నష్టం: రూ.3.90 కోట్లు.
* స్వాధీనం పొందిన నగదు: రూ.63.19 లక్షలు.
* స్వాధీనం పొందిన ఆస్తులు: కారు, ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, రూ.1 కోటి విలువైన ఆస్తి పత్రాలు.
* దర్యాప్తు కొనసాగుతోంది, మరిన్ని అరెస్టులు జరుగనున్నాయి.

ఈ కేసు భూక్రమణ వ్యవస్థలో సాంకేతిక లోపాలను, అవినీతిని, మరియు ప్రభుత్వ ఆదాయానికి కలిగే నష్టాన్ని తెలియజేసే ఉదాహరణగా మారింది. భవిష్యత్తులో ఇలాంటి మోసాలకు గాలికి దారి ఇవ్వకుండా, అధికారులు మరింత పటిష్టమైన పద్ధతులను తీసుకుంటారని చెప్పవచ్చు.




# ‘ఇంకెంతకాలం విచారణ?’

**మొదటిపేజీ తరువాయి**



ఇంటరాగేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు, దర్యాప్తు ఉద్దేశ్యం పూర్తయ్యిందా లేదా అని ప్రభుత్వాన్ని అడిగింది. “మీ పని అయిపోయిందా? లేక మళ్లీ ఆయన్ని జైలుకు పంపాలని చూస్తున్నారా?” అంటూ నేరుగా ప్రశ్నలు సంధించింది. ముందస్తు బెయిల్ ఇచ్చినంత మాత్రాన నిందితుడిని విచారణకు పిలవకూడదనే నిబంధన లేదని కోర్టు స్పష్టం చేసింది. అవసరమైతే మళ్లీ పిలిచి ప్రశ్నించవచ్చని తెలిపింది. ప్రభాకర్‌రావు దర్యాప్తుకు సహకరిస్తారని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తును దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణ వరకు ప్రభాకర్‌రావుకు ఇచ్చిన మధ్యంతర రక్షణను కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. ఈ కేసు తదుపరి విచారణను మార్చి 10కి వాయిదా వేసింది.

తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టులో వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత ఉందా లేదా అన్నదే ప్రధాన అంశమని తెలిపారు. అలాగే, కస్టడీలో ఉన్న వ్యక్తికి ముందస్తు బెయిల్ ఎలా ఇస్తారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు న్యాయపరంగా, రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దర్యాప్తు వేగం, కస్టడీ అవసరం, ముందస్తు బెయిల్ అంశాలపై కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ కేసులో కీలక మలుపుగా భావిస్తున్నారు.

# బిఆర్ఎస్ వ్యవహారశీలి వల్ల రాష్ట్రంలో ప్రజల ఉసురు తగిలి గత ఎన్నికలలో ఓడింది

* ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్

**జోగులాంబ గద్ జనవరి 16(ప్రజాస్వరం):**



జోగులాంబ గద్వాల జిల్లా ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మాట్లాడుతూ, 8 కోట్లు భ్రమరా కంపెనీ నీ ..అడిగానని కత్తులు కటారులతో బెదిరించానని కేటీఆర్, హరీష్ రావు ఏలాంటి ఆధారాలు లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జెసిబి భాషకు రావాల్సిన ఎనిమిది లక్షల పై... అడిగిన విషయాలపై బీఆర్ఎస్ పార్టీ ఎనిమిది కోట్లు అడిగానని కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది.. దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజలకు జవాబుదారీగా ఉన్నా కాబట్టి వారి ఆరోపణలను.. తిప్పి కొట్టారు... భ్రమరా కంపెనీలో జెసిబి భాషకు 13 లక్షలు బకాయిలు రావాల్సినవి.. అతడు నా దగ్గరికి వస్తే ఎనిమిది లక్షలు అతనికి ఇచ్చి పని ఇవ్వండి అని చెప్తే.. ఆ మాటలను ఎనిమిది కోట్లు అడిగానని బిఆర్ఎస్ పార్టీ ఏలాంటి ఆధారాలు లేకుండా పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు.. నా కొడుకు నా భార్య మీద కూడా అసత్య ఆరోపణలు చేస్తున్నారు... వ్యక్తిగతంగా నన్ను బీఆర్ఎస్ పార్టీ అసత్య ఆరోపణలతో టార్గెట్ చేసుకుంది.. బిఆర్ఎస్ వ్యవహారశీలి వల్ల రాష్ట్రంలో ప్రజల ఉసురు తగిలి గత ఎన్నికలలో ఓడింది, లేనిపోని నిందలు వేస్తే సహించలేదు అని తెలియజేశారు.

# అక్రమ షెడ్లకు కేరాఫ్ అడ్రస్
# దూలపల్లి న్యూ స్టీల్ సిటీ

* క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నట్టా? లేనట్టా?
* పుట్టగొడుగుల్లా అక్రమ షెడ్లు.
* మాకు ఏం తెలియదు అన్నట్టుగా

**కుత్బుల్లాపూర్ జనవరి 16(ప్రజాస్వరం)**

కొంపల్లి సర్కిల్ పరిధిలోని దూలపల్లి న్యూ స్టీల్ సిటీలో టౌన్ ప్లానింగ్ నిబంధనలను పూర్తిగా బేఖాతరు చేస్తూ మూడు అక్రమ షెడ్ల నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్‌లు పాటించకుండానే రోడ్డుకు ఆనుకొని షెడ్ల నిర్మాణాలను చేస్తున్నారు. ముందు, వెనుక, పక్క సెట్‌బ్యాక్‌లను పూర్తిగా విస్మరించి, రోడ్ మార్జిన్‌ను ఆక్రమిస్తూ జరుగుతున్న ఈ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు సవాల్ విసురుతున్నట్లుగా ఉన్నాయని తెలుస్తుంది. తాత్కాలిక షెడ్ల పేరుతో శాశ్వత నిర్మాణాలు చేపడుతుండటం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం పూర్తిగా అవ్యవస్థగా మారే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతులు, సెట్‌బ్యాక్‌లు కాగితాలకే పరిమితమయ్యాయా?**

పేదవాడు ఓ చిన్న నిర్మాణం చేస్తే చాలు అధికారులు అమాంతం వాలిపోతారు. పెద్దోళ్ళు భారీ షెడ్లు నిర్మాణాలు చేస్తే మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడరు అని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక నిర్మాణం నిర్మించాలంటే

నిబంధనల ప్రకారం ఎలాంటి నిర్మాణమైనా సంబంధిత టౌన్ ప్లానింగ్ శాఖ అనుమతితో పాటు నిర్దిష్ట సెట్‌బ్యాక్‌లు తప్పనిసరి. కానీ ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకపోవడం, చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారుల మౌనం వెనుక అసలు అర్థం ఏమిటి? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిన్న నిర్మాణాలకే వెంటనే చర్యలు తీసుకునే అధికారులు, ఇలాంటి భారీ అక్రమ షెడ్ల నిర్మాణాల విషయంలో ఎందుకు స్పందించడం లేదని వారు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు, కొంపల్లి సర్కిల్ యంత్రాంగం స్పందించి అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.






# శ్రీరాముడికి బీజేపీ సభ్యత్వం ఉంది

**మొదటిపేజీ తరువాయి**



రాజకీయాల్లోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికే నిజామాబాద్ పేరు మార్పు తీర్మానాన్ని పంపుతామని అరవింద్ అన్నారు. నార్త్ తెలంగాణలో ఇందూర్ పేరు చరిత్రలో బలంగా ఉందని, దాన్ని తిరిగి తీసుకొస్తామని చెప్పారు. ముస్లింలు అంటే కాంగ్రెస్ అనేలా మాట్లాడటం తగదని అరవింద్ విమర్శించారు. మతాన్ని రాజకీయం చేస్తున్నదే కాంగ్రెస్ అని ఆరోపించారు. పహల్గాంలో హిందువులా? ముస్లింలా? అని చూసి కాల్చి చంపిన ఘటనను గుర్తు చేస్తూ, మతవాదానికి హద్దులు దాటుతున్నారన్నారు. కొందరు హిందువుల్లో కూడా చెడు పెరుగుతోందని వ్యాఖ్యానించారు.

తెలంగాణ మొత్తం కాషాయ రంగులోకి మారడం ఖాయమని అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎక్కడుందో కవితను అడిగితే చెబుతుందని వ్యాఖ్యానిస్తూ, రేపు సిరిసిల్లలో కూడా అదే చూపిస్తామని చెప్పారు. ఇందూర్‌కు దమ్ముంటే రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. చెన్నారెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసే వరకు రాష్ట్రంలో మత ఘర్షణలు జరిగాయని అరవింద్ అన్నారు. గతంలో ఏసీపీ సత్తయ్య హత్య ఘటనను ప్రస్తావిస్తూ, అప్పట్లో నిందితులను బయటకు తెచ్చిందెవరో ప్రజలకు తెలుసన్నారు. హిందూ దేవాలయాలపై దాడులకు కాంగ్రెస్ విధానాలే కారణమని, రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇస్తూ హిందువులను రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై నూటికి నూరు శాతం బీజేపీ జెండా ఎగురవేస్తామని అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. నిజాం చరిత్రలో ఎప్పటికీ క్రూర పాలకుడిగానే మిగిలిపోతారని, ఆయన పేరు వినగానే హిందువులకు గుర్తుకు వచ్చేది చేసిన మారణకాండేనని అన్నారు. ముస్లింలకు కూడా మోడీ ప్రభుత్వం ఇళ్లు, ఉచిత రేషన్, ఉచిత టీకాలు ఇచ్చిందని అరవింద్ చెప్పారు. విదేశీ దేశాలకు కూడా భారత్ టీకాలు పంపిందని గుర్తు చేశారు. విద్య, వైద్యం అందిస్తున్న ప్రభుత్వం మోడీదేనని పేర్కొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

* సుభాష్ నగర్ కాలనీ లో ముగ్గుల పోటీలు విజయవంతం
* మహిళలను ప్రోత్సహించటమే ప్రధాన ఎజెండా
* బి.ఆర్.ఎస్ పార్టీ మహిళా విభాగం

**బూర్గంపాడు జనవరి 16(ప్రజాస్వరం):**

భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏడవ వార్డు మెంబర్ కావూరి గోపి సహకారంతో ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొనే ఏకైక కార్యక్రమం ఈ ముగ్గుల పోటీ అని అలానే మహిళలను ప్రోత్సహించడమే కాకుండా ముగ్గుల యొక్క ప్రతిష్టను, సాంప్రదాయాన్ని తెలియజేస్తుందని భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకులు అన్నారు.అలానే మొదటి విజేత రెండవ విజేత మూడవ విజేతలుగా గెలుపొందిన వారిని అభినందిస్తూ వారికి బహుమతులను అందించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూజల లక్ష్మీ , రమాదేవి, సుశీల, ప్రియాంక, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేల ఫిరాయింపుల
# కేసుపై కీలక ఆదేశాలు

* ఇదే చివరి అవకాశమన్న సుప్రీం కోర్ట్
* ఆలస్యం చేయొద్దని స్పీకర్‌కు హెచ్చరిక

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంపై సుప్రీం కోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు ఇదే చివరి అవకాశం అని కోర్ట్ స్పష్టంగా హెచ్చరించింది. ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని, ఈలోపే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇప్పటికీ నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని సుప్రీం కోర్ట్ స్పీకర్‌ను హెచ్చరించింది. రాజ్యాంగ బాధ్యత ఉన్న పదవిలో ఉండి నిర్ణయాన్ని పెండింగ్‌లో పెట్టడం సరైంది కాదని కోర్టు అభిప్రాయపడింది.

ఈ కేసులో ఇంకా మిగిలి ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశంపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోర్ట్ ఆదేశించింది. కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు వారాల్లో తీసుకున్న చర్యల వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంపై రెండు వారాల తర్వాత తదుపరి విచారణ జరగనుందని ధర్మాసనం తెలిపింది. విచారణ సందర్భంగా స్పీకర్ తరపు న్యాయవాదులు, మిగిలిన ముగ్గురు ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేయడానికి నాలుగు వారాల సమయం కావాలని కోర్ట్‌ను కోరారు. ఇప్పటికే ప్రక్రియ కొనసాగుతోందని, కొంత సమయం ఇవ్వాలని వారు వాదించారు. ఈ వాదనలపై స్పందించిన సుప్రీంకోర్ట్ ముందుగా రెండు వారాల్లో ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై స్పష్టమైన వివరాలు అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించింది. ఆ వివరాలు సంతృప్తికరంగా ఉంటే, అవసరమైతే మరో రెండు వారాల గడువు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు కోర్ట్ తెలిపింది. ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో సుప్రీంకోర్ట్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



# సికింద్రాబాద్ పేరుపై కుట్ర జరుగుతోంది

**మొదటిపేజీ తరువాయి**



ఆహ్వానించారు.

**220 ఏళ్ల చరిత్రను తుడిచివేయాలా?**

సికింద్రాబాద్‌కు 220 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని తలసాని గుర్తు చేశారు. అనేక చారిత్రాత్మక ప్రదేశాలు, సంప్రదాయాలు ఈ ప్రాంతానికి ప్రత్యేకత అని తెలిపారు. ముఖ్యంగా లష్కర్ బోనాలు సికింద్రాబాద్ సంస్కృతిలో ముఖ్యమైన భాగమని చెప్పారు. ఇలాంటి చరిత్ర కలిగిన ప్రాంతాన్ని ప్రభుత్వం నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారని, అయితే నార్త్ జోన్ ఆఫీస్‌ను మల్కాజిగిరికి ఎందుకు మార్చారని తలసాని ప్రశ్నించారు. అలాగే మహంకాళి, బోండా మార్కెట్, బేగంపేట్ ప్రాంతాలను మల్కాజిగిరి కమిషనరేట్‌లో ఎందుకు కలిపారో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్కడి పోలీస్ విభాగం మల్కాజిగిరి నుంచే ఎందుకు పని చేస్తోందని నిలదీశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇదే సరైన సమయమని తలసాని అన్నారు. సికింద్రాబాద్ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ర్యాలీకి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



# హరీశ్ రావును కలిసిన పురం మహేష్

మనోహరాబాద్, (ప్రజాస్వరం ) : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్ రంగాయపల్లి మాజీ సర్పంచ్ నాగభూషణం తో కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ బిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడాలని హరీష్ రావు అన్నారని తెలిపారు.

# తీగుల్ శివారులో పులి సంచారం





- పులి అడుగు జాడలను పర్శీలీస్తున్న ఫారెస్ట్ అధికారులు

గజ్వేల్, జనవరి 16 (ప్రజాస్వరం) : తిగుల్ నుండి బిజీ వెంకటాపూర్ వెళ్లే రోడ్డు సమీపముల గల వ్యవసాయ పొలంలో పులి సంచరించినట్టు అడుగులు ఉండడం వల్ల శుక్రవారం ఫారెస్ట్ జిల్లా అధికారి పద్మజ రాణి తోపాటు, గజ్వేల్ నియోజకవర్గ ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకొని రైతుల వ్యవసాయ పొలం వద్ద పాద ముద్రలను పరిశీలించారు. గ్రామ ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలిని అటవీ అధికారులు సుచించారు.వ్యవసాయ పొలాల వద్ద రైతులు పశువులను వ్యవసాయ పొలంలో కట్టెయకుండా పశువుల కొట్టంలో కట్టేసుకోవాలి. రైతులు ఒంటరిగా వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలని చెప్పారు. వ్యవసాయ పొలాల వద్ద పంటల రక్షణ కోసం విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయకుండా చూసుకోవాలి. ఒకవేళ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించుకోవాలి. వ్యవసాయ పొలాల వద్ద గొర్రె మేకల మందలను ఏర్పాటు చేసిన గొర్రె కాపరులు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో చిన్నపిల్లలను రోడ్డుపైకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలి. అధికారులు గుర్తించే వరకు గ్రామ ప్రజలు తగిన సూచనలు సలహాలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ పొలాల వద్ద అడవి జంతువులు కనిపించిన వెంటనే రైతులు గ్రామ పెద్దలకు లేదా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు.

# బీజేపీ కార్యకర్తలు పార్టీ మారలేదు

- తప్పుడు ప్రచారం చేస్తే తీవ్ర పరిణామాలు
- రాష్ట్ర ఓబీసీ మెంబర్ బండారు దుర్గరాజు యాదవ్



తూప్రాన్ జనవరి 16 (ప్రజా స్వరం): తూప్రాన్ మున్సిపాలిటీలో ని రెండవ వార్డులో బిజెపి కార్యకర్తలు మారలేదు బిఆర్ఎస్ వారే మళ్లీ బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు లొంగరని రెండవ వార్డులో ఉద్దేశపూర్వకంగానే బిజెపి నాయకులను కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు అని పత్రిక ప్రకటనలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర ఓబిసి మెంబర్ బండారు దుర్గరాజు యాదవ్ పేర్కొన్నారు మా కార్యకర్తలు నాయకులు డబ్బులకు అమ్ముడుపోరని కాషాయ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త మోడీ నాయకత్వంలో పనిచేస్తారని కార్యకర్తకు ఇబ్బంది వస్తే పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు కేవలం బిఆర్ఎస్ ఉనికి కాపాడడం కోసమే బిజెపి పేరును వాడుకుంటుందని పార్టీ జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోక తప్పవని బండారు దుర్గరాజ్ యాదవ్ హెచ్చరించారు.




# ప్రజా పాలనకు మద్దతుగా మహిళా సంఘాలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

ఆదిలాబాద్ జిల్లా జనవరి 16 (ప్రజాస్వరం): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించ తల పెట్టిన బహిరంగ సభకు, ప్రజా పాలనకు మద్దతుగా భారీ ఎత్తున మహిళా స్వయం సహాయక సంఘాలు బోథ్ మండల వ్యాప్తంగా బయలుదేరారు ఈ సందర్భంగా ధన్నూర్ (బి) గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి బహిరంగ సభకు శ్రేణులను తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలను కోటీశ్వరులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారని ఆ దిశగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, పంట కొనుగోలు వంటి ఎన్నో పథకాలు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైపు మహిళా సంఘాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్నూర్ బి గ్రామ ఉపసర్పంచ్ కారం సుజాత, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలోనే కరెంట్ స్తంభం



మాసాయిపేట, జనవరి 16 (ప్రజాస్వరం) : మండలంలోని నాగసాన్ పల్లి గ్రామం ఏదైన అభివృద్ధి పనిని చేపట్టి నట్లయితే అది పది కాలాలు పటిష్టంగా, అందరికి అనువైనట్లుగా ఉండాలి. కాని మాసాయిపేట మండలంలోని నాగసాన్ పల్లి పంచాయితీ పరిధిలో అభివృద్ధి పేరట వేసిన రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభం ఉండడంతో రోడ్డు నిరుపయోగంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నాగసాన్ పల్లి పంచాయితీలో సిమెంట్ రోడ్డు పనులు చేపట్టి రోడ్డు నిర్మించారు. రోడ్డు మధ్యలో కరెంట్ స్థంబం వచ్చినప్పటికీ స్తంభంను అలాగే ఉంచి రోడ్డు వేయడం విమర్శల పాలవుతుంది. కరెంట్ స్తంభం రహదారికి మధ్యలో రావడంతో ఆ రోడ్డుపై కారు, ఆటో కూడా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్డు విషయంలో ఇటు పంచాయితీ కానీ, అటు విద్యుత్తు శాఖ కానీ పట్టించుకోక పోవడంతో రోడ్డు మధ్యలోనే కరెంట్ స్తంభం ఉండి రవాణాకు ఇబ్బందులు కలుగ చేస్తుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వేసిన రోడ్డు కూడా శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు అధికారులు, పంచాయితీ కాని పట్టించుకొని స్తంభం రోడ్డు మధ్య నుండి పక్కకు తొలగించి నట్లయితే రోడ్డు అందరికి ఉపయోగ పడుతుందని గ్రామస్తులు కోరుచున్నారు.

# ఇస్లాంపూర్‌లో గోపాల కాలువలు




తూప్రాన్, జనవరి 16 ( ప్రజా స్వరం) : తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ రామప్ప గుట్ట దేవాలయం మకర సంక్రాంతి ఉత్సవాలు భాగంగా రెండవ రోజు శుక్రవారం గ్రామంలో గోపాల కాలువలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్‌రెడ్డి. యువకులు ఉట్టి కొడుతూ కేరింతలతో సంబరాలు చేసుకున్నారు గుట్ట పైకి చుట్టప్రక్కల గ్రామాల భక్తులు పొట్టేతారు శివాలయంలో ప్రత్యక పూజలు చేసుకొని వినాయకుడి శ్రీ సీత రాములు ఆలయం లో మొక్కులు తీర్చుకున్నారు.

# ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ వరం

- సర్పంచ్ మంద నాగిరెడ్డి

గజ్వేల్, మార్కుక్ జనవరి 16(ప్రజాస్వరం) : అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది అని ఇప్పలగూడం సర్పంచ్ మంద నాగిరెడ్డి అన్నారు. మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామనికి చెందిన కోడూరి రాజిరెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 60,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెసులుబాటు లేకుండా అత్యవసర సమయంలో వైద్య చికిత్సలు పొందాలంటే ప్రభుత్వం ద్వారా అందజేసే సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో కొంత సహాయపడుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తారని అన్నారు.





## వార్డు ప్రజలకై సొంత డబ్బులతో బోర్లు వేయించిన నాయకుడు

- **5 బోర్లు, 7 లక్షల 50 వేల రూపాయలు**
- **మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు**

**సంగారెడ్డి జనవరి 16(ప్రజాస్వరం):**

సదాశివపేటలోని వార్డు నెంబర్ 2 శివపురి కాలనీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత నిధులతో 5 బోర్లు వేయించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ శివపూరు కాలనీలోని ప్రజలు నీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందని, వేసవికాలంలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంటుందని, వార్డులోని ప్రజల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని తన సొంత డబ్బులతో 5 బోర్లు, 7 లక్షల 50 వేల రూపాయలతో వేయిస్తున్నానని, ఇక నుండి శివపూర్ కాలనీ ప్రజలు నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ముఖ్యంగా తన వార్డులోని సోదరీమణుల నీటి కష్టాలను తొలగించడానికై బోర్లు వేయించడం జరుగుతుందన్నారు. వార్డులోని ప్రజలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు తన సొంత డబ్బులతో బోర్లు వేయించడం చాలా సంతోషకరమన్నారు. ఇక నుండి మాకు నీటి సమస్య తొలగిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మనీ, లాజర్, రాహుల్, అశోక్, మనయ్య, షేక్ పాషా, యాదగిరి, తీయర్, జీవన్, నరసింహ, జగతి, రాము, కృష్ణ, సంపత్, శేఖర్, సామెల్, చంద్రయ్య, యాదయ్య, అనిల్ గౌడ్, రాజు, వరుణ్, లక్ష్మయ్య, మల్లేశం గౌడ్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ అభివృద్ధి చేస్తా

**మొదటిపేజీ తరువాయి**

ట్రిపుల్ ఐటీ ప్రాజెక్ట్ పరిధిలో యూనివర్సిటీ* ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. "జిల్లా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలి. పారిశ్రామిక రంగంలోనూ ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందాలి. ఎయిర్ బస్ సర్వీస్ అందిస్తాం. ఎయిర్‌పోర్ట్ కోసం 10,000 ఎకరాల భూమిని సేకరిస్తాం. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టాలి. జిల్లా కోసం నీరు అందించాలి" అని ఆయన ప్రకటించారు.

ప్రధాని సమావేశాల ప్రాధాన్యతపై స్పందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, "ప్రతి మూడు నెలలకు ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు కావలసిన గౌరవం ఇస్తూ, రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. కొంతమంది నన్ను మోదీని పదే పదే కలుస్తున్నారని విమర్శిస్తుంటే, రాష్ట్ర అభివృద్ధి కోసం ఇది అవసరం" అని స్పష్టత ఇచ్చారు.

గత ప్రభుత్వాలపై విమర్శలు కొనసాగిస్తూ, "పదేళ్లుగా కేంద్రాన్ని సంప్రదించలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో, కేంద్రానికి ఎలా తెలుసు? మనం వ్యక్తిగత అజెండా కోసం కాదు, రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే కేంద్ర మంత్రులను కలుస్తాం. ఎన్నికలు వచ్చిన తర్వాత రాజకీయాలు. అభివృద్ధే అందరి లక్ష్యం" అని తెలిపారు.


సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల గురించి వివరించారు:

నిర్మల్‌కు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్* ఏర్పాటు: జిల్లా విద్య, పరిశోధన, టెక్నాలజీ రంగ అభివృద్ధికి ప్రధానంగా ఉపయోగపడుతుంది.

నాగోబా జాతర అభివృద్ధి:* రూ.22 కోట్ల నిధులు కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలను అభివృద్ధి చేస్తామని హామీ.

సమ్మక్కసారలమ్మ జాతర: 300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం పూర్తయిందని ప్రకటించారు. హైదరాబాద్ పెట్టుబడుల కేంద్రం:* ప్రపంచ పెట్టుబడులకు సులభమైన వాతావరణం సృష్టించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. మౌలిక సదుపాయాలు: ఎయిర్‌బస్, ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులు ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి, "గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పు మిగిల్చింది, కొన్ని వేల కోట్లు దోపిడీ చేశారు. ఈ పరిస్థితిలోనూ రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి ప్రాజెక్ట్, ప్రణాళిక ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అనుగుణంగా ఉంటుంది" అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం, ప్రధానితో సమావేశాల ప్రాధాన్యతపై మళ్లీ స్పష్టం చేశారు. "రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు సమకూర్చడానికి ప్రధానితో, కేంద్ర మంత్రులతో సమావేశాలు తప్పనిసరి. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. ఇప్పుడు ప్రభుత్వ ప్రధాన లక్ష్యం తెలంగాణ అభివృద్ధి, ప్రాజెక్టులు సకాలంలో అమలు చేయడం" అని చెప్పారు.



ప్రజల హక్కులు, జిల్లాలో నీటి సమస్యల పరిష్కారం, పారిశ్రామిక అభివృద్ధి, విద్య, మౌలిక సదుపాయాల పెంపు, సాంకేతిక రంగంలో కొత్త అవకాశాలు——ఇవి ముఖ్యాంశాలు అని సీఎం చెప్పారు. అలాగే, ప్రభుత్వ పనులు, ప్రాజెక్టుల అమలు, నిధుల కేటాయింపు ఇలా నేరుగా ప్రజలకు వివరించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని మరింత పెంచాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎం మాట్లాడుతూ, "నిర్మల్ ప్రజలకు, ఆదిలాబాద్ జిల్లాకు నేరుగా అభివృద్ధి కార్యక్రమాలను అందించడమే మా లక్ష్యం. ఎయిర్‌బస్ సర్వీస్, విమానాశ్రయం, ట్రిపుల్ ఐటీ ప్రాజెక్ట్, యూనివర్సిటీ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అవసరం, అందుకే ప్రధానితో, అమిత్ షా వంటి కేంద్ర మంత్రులతో సదా సమావేశాలలో పాల్గొంటున్నాం" అన్నారు.

సమాప్తంలో, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల విస్తరణ, పెట్టుబడుల ప్రోత్సాహం, సాంస్కృతిక పండుగల అభివృద్ధి రాజకీయాల గురించి కాదు, అభివృద్ధి కోసం ప్రభుత్వ లక్ష్యాన్ని నిలబెట్టడం, ప్రాజెక్టులు సమయానికి పూర్తి చేయడం——ఇది ప్రధానమంత్రి హామీగా నిలిచింది.

నిర్మల్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి నిధులు, ప్రాజెక్టులు సమకూర్చడం, విద్య, పరిశ్రమ, సాంకేతిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంస్కృతిక పండుగల పునర్నిర్మాణం వంటి అంశాలలో స్పష్టమైన హామీలు ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం రాజకీయాలకు పక్కన పెట్టి, ప్రధానితో, కేంద్ర మంత్రులతో సమావేశాలు కొనసాగిస్తామని ధృవపరచారు.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం.

**తెలంగాణ బ్యూరో జనవరి 15(ప్రజాస్వ-రం):**

అదిలాబాద్‌లో సీఎం సభ తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టానికి తెరలేవబోతోంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీల్లో కదలికలు మొదలయ్యాయి. ముఖ్యంగా అధికార పార్టీ కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. పట్టణ ప్రాంతాల్లో తన పట్టు మరింత బలపరచుకోవడమే లక్ష్యంగా గెలుపు వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగుతూ ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభతో కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించబోతోంది. ఈ సభతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతో పాటు, రాబోయే ఎన్నికలపై స్పష్టమైన సంకేతాన్ని ప్రజలకు ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచార బాధ్యతలు చేపట్టడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ కనిపిస్తోంది. మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుతోనే జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అన్ని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార విధానం వరకు ప్రతి అంశంపై పార్టీ అంతర్గతంగా విస్తృత చర్చలు జరుపుతోంది. ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌ను గెలిపించే బాధ్యతను ముఖ్యనేతలకు అప్పగించనున్నారు. పంచాయతీ ఎన్నికల్లో రెబెల్స్ కారణంగా కొన్నిచోట్ల ప్రతిపక్షాలు లాభపడ్డాయని.. మున్సిపాలిటీల్లో అది పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సీనియర్ నాయకులు చెప్పారు. ప్రధానంగా స్థానిక నేతల మధ్య అభిప్రాయభేదాలు ఇతర పార్టీలకు ఉపయోగపడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పీసీసీ గట్టి నిర్ణయం తీసుకుంది. ఏ మున్సిపాలిటీలో నేతల మధ్య సఖ్యత ఎలా ఉంది, ఎవరు ఎంతమంది అభ్యర్థులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరుతున్నారనేది ముందే చెప్పాలని కోరింది. ఒక్కో వార్డుకు ఐదు నుంచి ఆరుగురు ఆశావహులను ఎంపిక చేయాలని సూచించింది. కానీ వీరిలో ఒకరికి టిక్కెట్ ఇస్తే మిగిలినవారు రెబెల్స్‌గా బరిలోకి దిగి పార్టీని నష్టపరచకుండా.. ముందే వారిని ఒకతాటిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఆశావహుల పేర్లను సూచించే సమయంలోనే వారిలో ఎవరైనా ఒకరిపై ఇతరుల్లో తీవ్ర వ్యతిరేకత ఉందా అనేది పరిశీలించనున్నారు. పరస్పరం వ్యతిరేకించేవారిలో ఒకరికి టిక్కెట్ ఇస్తే అసంతృప్తికి గురయ్యేవారిని బుజ్జగించి రెబెల్‌గా బరిలోకి దిగకుండా చూడటంతోపాటు, వారిని ప్రచారానికి తీసుకెళ్లే బాధ్యతలను సైతం జిల్లా ముఖ్యనేతలే తీసుకోవాలని



## మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపు పై సంబరాలు

**కరీంనగర్, జనవరి 16(ప్రజాస్వరం):**

మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన నేపథ్యంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ కార్యాలయం ఎదుట శుక్రవారం రాత్రి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు టపాసులు కాల్చి, బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మొన్న జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఐదుగురు ఎమ్మెల్యేలను సీమాంచల్ ప్రాంతంలో గెలుచుకుందని, నేటి ఫలితాలలో మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో వందలాది కార్పొరేటర్ లను, కౌన్సిలర్లను గెలుచుకుందని, ఇదే ఊపును కొనసాగిస్తూ, రేపటి రోజున తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని చెప్పారు ఎంఐఎం పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఏరాజకీయ పార్టీతో పొత్తు ఉండదన్నారు. సొంతంగా కరీంనగర్ పట్టణంలో పోటీ చేసి అత్యధిక కార్పొరేటర్ గెలుచుకొని మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. ముస్లింల, దళితుల, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఎంఐఎం పార్టీ కరీంనగర్లో గడచిన ఆరు సంవత్సరాలుగా విశేషమైన సేవలను, దారుస్సలాం వేదికగా అందిస్తుందన్నారు. ఒకే ఒక్క అవకాశాన్ని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో దళిత, బహుజన, బడుగులు, మైనారిటీలు అందరూ ఏకమై ఎంఐఎం పార్టీని అత్యధిక కార్పొరేటర్లను గెలిపిస్తే, కరీంనగర్ పట్టణాన్ని దేశంలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామన్నారు. కరీంనగర్ నగర వాసులకు అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి వంటి అన్ని పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చారు. ఈఒక్కసారి ఎంఐఎం పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని నగర ప్రజలకు వినబరపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మీద అబ్బాస్ సమీ, ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, ఖమరుద్దీన్, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, అలిబాబా, మొహసిన్ మోయుద్దిన్, అరిఫ్ అహ్మద్, సాజిద్, మజారోద్దీన్, సాజిద్ మజీద్, సమీ, జమ్మూ, అబ్దుల్లా అసిమ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వరూప మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

- **ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన్ రెడ్డి**

**షాబాద్ జనవరి 16(ప్రజాస్వరం):**

షాబాద్ మండలం నాగార్గుడ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ స్వరూప మహేందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, పండుగను ఐక్యతతో జరుపుకునే లక్ష్యంతో ఈ క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదన రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, వాలీబాల్‌ను కొట్టి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన రెడ్డి గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యవంతమైన జీవనశైలికి దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. సంక్రాంతి పండుగను క్రీడలతో మేళవించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ స్వరూప మహేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ, గ్రామ యువతకు క్రీడా వేదికను అందించడమే లక్ష్యంగా ఈ వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, వాలీబాల్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు. మ్యాచ్‌లను తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై క్రీడాకారులకు ఉత్సాహం అందించారు.



## చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు రజక సంఘం నిర్ణయం

**వలిగొండ జనవరి 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక సంఘం నాయకులు నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసి, రజక కులస్తుల ఐక్యతను చాటాలని, హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. నేడు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై, తమ హక్కుల కోసం ఉద్యమించాలని సంఘం నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- **మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**వలిగొండ జనవరి 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం వాస్తవ్యులు కొమ్ము నరసింహ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారికి దాసిరెడ్డిగూడెం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కొమిరెల్లి సరిత సంజీవరెడ్డి 100కేజీల బియ్యం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 14 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసిరెడ్డిగూడెం బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ రాపోలు గోపి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్ కుమార్ వార్డు మెంబర్ కునపురి శ్రీశైలం సీనియర్ నాయకులు అప్పిడి వెంకట్ రెడ్డి నారి సత్తయ్య



కునపురి వీరస్వామి రావుల మల్లారెడ్డి రామకృష్ణ సాయికిరణ్ రాసురి నాగేష్ కునపురి శ్రీను దుర్గాప్రసాద్ దంతూరి రాజేంద్రప్రసాద్ పాలోజు శంకరాచారి రాపోలు నరేష్‌స్వామి రాజ్ బంగారపు మణికంఠ అశోక్ కందుల శంకరయ్య బాలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలుని ఢీకొట్టిన లారీ, చికిత్స పొందుతూ మృతి

**వలిగొండ జనవరి 16(ప్రజాస్వరం):**



యాదాద్రి జిల్లా వలిగొండ మండల పరిధి లోని గోల్నే పల్లి గ్రామంలో ఎర్ర చంద్రమ్మ వయసు 70 సంవత్సరములు. తన ఇంటి ముందు కూర్చుని ఉండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం మత్తులో లారీని వేగంగా నడుపుతూ చంద్రమ్మ కాలుపై వెళ్లడంతో కాలు నుజ్జు నుజ్జు అయి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వలిగొండ అంబులెన్స్ లో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి సీరియస్ గా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నలగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందారని 108 సిబ్బంది తెలిపారు.

## జెట్ న్యూస్ 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ సునీల్ కుమార్.

- **సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కిషోర్ కుమార్ రెడ్డి, గజేంద్ర, నాగరాజ్**

**బంగారుపాలెం జనవరి 16(ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సీపి పార్టీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ పలమనేరులోని వారి స్వగృహంలో జెట్ న్యూస్ 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ను తన చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. పూతలపట్టు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పూతలపట్టు నియోజవర్గంలోని వైఎస్ఆర్సీపి నాయకులు యువత పాల్గొని డాక్టర్ సునీల్ కుమార్ కు శాలువా కప్పి ఫ్రూట్స్ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల యువత అధ్యక్షులు మొగిలి గజేంద్ర, కార్తీక్, మోహన్ కుమార్, జెట్ న్యూస్ పూతలపట్టు నియోజవర్గ ఇన్చార్జి రిపోర్టర్ పి. చిరంజీవి పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి Alive–Arrive కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ జనవరి 16(ప్రజాస్వరం):**

గాజులరామారం సర్కిల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన Alive - Arrive రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం మున్సిపల్ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ కి ఈరోజు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. అరేవ్ 10 రోజుల కార్యాచరణ లో భాగంగా 2వ రోజు ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు అనగా జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ అందరికీ రోడ్ సేఫ్టీ అవగాహన కల్పించడం జరిగింది. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన Alive - Arrive కార్యక్రమం ఉద్దేశ్యం ప్రజలు సజీవంగా ప్రయాణం ప్రారంభించి, సురక్షితంగా గమ్యం చేరాలన్నదేనని వారు తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన పెరిగితేనే ప్రమాదాలను తగ్గించగలమని, ఇందుకు ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, డిఐ ధనుంజయ్, జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# పోతుగల్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు నగదు ట్రోఫీ అందించిన నాయకులు

- **క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన పామెన సర్పంచ్ నర్సింలు, అలాగే నేరెట్ల సావిత్రిలను అభినందించిన గ్రామస్థులు**
- **విజేతలకు నగదు అందించిన దాతలు**
- **క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని గ్రామస్థుల వెల్లడి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16(ప్రజాస్వరం):**



కనుమ పండుగ సందర్భంగా పోతుగల్ గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు నేరట్ల సావిత్రి సమక్షంలో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. అందులో భాగంగా పోతుగల్ గ్రామానికి చెందిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో భాగంగా విన్నర్ గా పోతుగల్ బి టీంగా నిలిచింది. అయితే గెలు పొందిన వారికి గాను ముఖ్య అతిథిగా యాలాల రితిక్ రెడ్డి తన సొంత నిధులతో ప్రథమ బహుమతిగా విన్నర్ కు పోతుగల్ బి టీం కెప్టెన్ సయ్యద్ మునీర్ కు నగదు గా 15000/ఆలు అలాగే ట్రోఫీతో సంత్కరించారు. అలాగే రన్నర్ గా వున్న పోతుగల్ ఏ టీం కెప్టెన్ కామరెడ్డి తరుణ్ కీ ద్వితీయ బహుమతిగా 5000/ రూపాయలు నగదుగా అలాగే ట్రోఫీతో సత్కరించారు. అలాగే పోతుగల్ అనుబంధ గ్రామమైన రుద్రారం గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి ఈ టోర్నమెంట్ కీ బహుమానంగా 10000/ రుపాయలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, సీతారాంపూర్ సర్పంచ్ పావని చెన్నయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరట్ల రాజు, గుట్టల కృష్ణయ్య, మోర పెంటయ్య, నేరెట్ల నరేందర్, పామెన రాజు, నాగర్ కుంట మహేందర్, కేతావత్ సంజీవ్ ప్రసాద్ నాయక్, వార్డు సభ్యులు కేశపల్లి కరుణాకర్ రెడ్డి, మూడవత్ గోపాల్, విస్లావత్ తారాసింగ్, గ్రామ కారొబర్ ప్రకాష్ కుమార్, మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్, గ్రామ ప్రజలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## పెంటన్న గెలుపు గ్రామాభివృద్ధికి మలుపు.

- **ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి.**

**పెద్దమందడి జనవరి 16(ప్రజాస్వరం):**

పెంటన్న గెలుపు గ్రామాభివృద్ధికి మలుపు అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని జగత్ పల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు నగదుతో పాటు మెమొంటో లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంటన్న యాదవ్ ను గ్రామస్తులు భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించుకోవడం శుభపరిణామమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అధికారంలో లేని సమయంలో మండల పార్టీ అధ్యక్షులుగా పార్టీని ఎంతో ముందుకు నడిపించారని గుర్తు చేశారు. జగత్ పల్లి గ్రామ అభివృద్ధి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రమశిక్షణకు మారుపేరుగా పనిచేసే పెంటన్న యాదవ్ సేవలపై చిన్నారెడ్డి ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నందిమల్ల యాదయ్య, డిసిసి మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, మాజీ సర్పంచులు మోహన్ యాదవ్, పలుస నిరంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని వెలిగించిన "సంక్రాంతి ప్రీమియర్ లీగ్–2"

- **విజేతలకు బహుమతులు అందజేసిన ఎలగంటి మధుసూదన్ రెడ్డి**

**షాబాద్: జనవరి 16(ప్రజాస్వరం):**

షాబాద్ మండల కేంద్రం మరోసారి క్రీడా సంబరాలకు వేదికైంది.డివిఎమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, షాబాద్ ఉప సర్పంచ్ రాహుల్ గుప్తా గారి సారథ్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని షాబాద్ ప్రభుత్వ మైదానంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన "సంక్రాంతి ప్రీమియర్ లీగ్-2" క్రికెట్ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడా ఉత్సాహాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లింది. ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి పోటీలు మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక యువతతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, ఈ టోర్నమెంట్ షాబాద్ ప్రాంతంలో క్రీడలకు కొత్త ఊపునిచ్చిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, అంతారం సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చందనవెల్లి సర్పంచ్ నవనీత స్వామి, నాగర్ గూడ సర్పంచ్ స్వరూప మహేందర్, తాళ్లపల్లి సర్పంచ్ మాణిక్యం, హైతాబాద్ సర్పంచ్ శాంతమ్మ-యాదయ్య, మాజీ ఎంపిటిసి సతీష్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఘనత చేకూర్చారు.





## శ్రీ ఇండస్ట్రీస్ అదినేత అభిమానులు నాయకుల మధ్య ఘనంగా ఈశ్వర్ నాయుడు జన్మదిన వేడుకలు.

- **బొమ్మాయిపల్లె గ్రామస్థుల మధ్యలో సత్యమ్మ పూజలు నిర్వహిచిన అనంతరం పుట్టినరోజు వేడుకలు**

**బంగారుపాలెం జనవరి 16(ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం బొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు తన సొంత గ్రామంలో సత్యమ్మ దేవతకు పూజలు నిర్వహించి జంతు బలిని దానం చేసి నూతన సంవత్సర సంక్రాంతి సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి గ్రామం సుభిక్షంగా ఉండాలని 101 టెంకాయలు కొట్టి ఈశ్వర్ నాయుడు తో పాటు భక్తులు పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ ఇండస్ట్రీస్ నందు ఈశ్వర్ నాయుడు జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, యూత్ ఆధ్వర్యంలో అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి చుట్టుపక్కల గ్రామస్తులతో పాటు ఘనంగా నిర్వహించారు. తెలిసినవారు బంధువులు స్నేహితులు ఈశ్వర్ నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు కోలాటలు పాటలతో జన్మదిన సందర్భంగా హోరెత్తించారు. తదుపరి అక్కడికి విచ్చేసిన వారందరూ మధ్యాహ్నం అల్పాహార విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవ నాయుడు, ఎన్నారై కళ్యాణ్, బంగారు పాల్యం మండల పరిధిలోని టిడిపి నాయకులు బుస్సా జనార్ధన్ గౌడ్, ఎన్ పి రాధాకృష్ణ, నలగాంపల్లి బాబు నాయుడు, బుస్సా నాగరాజుగౌడ్, మాధవ నాయుడు,సూరి నాయుడు, లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడు,కొండెటూరి శివ, బొమ్మాయిపల్లి బుజ్జి నాయుడు, నరేష్ నాయుడు, జనసేన నాయకుల బాలు, పవన్, అనిల్,చుట్టుపక్కల గ్రామస్తులు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

- **బాధిత కుటుంబానికి బీజేపీ నాయకుల పరామర్శ.**

**వనపర్తి, జనవరి 16(ప్రజాస్వరం):**

వనపర్తి పట్టణంలోని రెండో వార్డుకు చెందిన దాసరాజుల నరేష్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో గణనీయమైన ఆస్తి నష్టం సంభవించినప్పటికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం ఊరట కలిగించే అంశంగా నిలిచింది. భారతీయ జనతా పార్టీ నాయకులు ఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్, 24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్, రెండో వార్డు మాజీ కౌన్సిలర్ అలివేల సూగురు రాములు, మండ్ల రాజు, పవన్ కుమార్ తదితరులు బాధిత కుటుంబానికి పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. జరిగిన నష్టానికి తగిన సహాయం అందేలా ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ముగిసిన పోతిన్‌పల్లి ప్రీమియర్ లీగ్ పోటీలు

**మాసాయిపేట, జనవరి 15 (ప్రజాస్వరం) :**
మండలంలోని పోతిన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని పోతన్పల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడలను గురువారం ముగించారు. పోతన్పల్లి హిట్లర్స్ టీం విజేతగా నిలవగా, పోతన్పల్లి వారియర్స్ టీం రన్నర్గా నిలిచింది. విజేతలకు గ్రామ సర్పంచి మాధవరెడ్డి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ఉప సర్పంచ్ స్వామి మాజీ డైరెక్టర్ సిద్దు గుల్ల రమేష్ , ప్రజలు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల అందజేత



**మెదక్ జనవరి 16 (ప్రజా స్వరం):**
సంక్రాంతి సంబరాల్లో భాగంగా హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయి కోట సర్పంచ్ సర్పంచ్ ల ఫోరం హవేలీ ఘనపూర్ మండల్ అధ్యక్షులు గుండారం శ్వేత కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో 100 మందికి పైగా పోటీలో పాల్గొనడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి ఉమ్మెంతలా రోజా, రెండవ బహుమతి పొడ్చన్ పల్లి నవనీత శివరాజ్ గౌడ్ గేలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# గోవిందాపూర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**గజ్వేల్, వర్గల్ జనవరి 16 (ప్రజాస్వరం) :**
మండలంలోని గోవిందపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సంక్రాంతి సందర్భంగా గ్రామంలో క్రికెట్ వాలీబాల్ ముగ్గుల పోటీలు నిర్వహించి దానిలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అదేవిధంగా పండగ వాతావరణం గ్రామంలో తీసుకురావడం జరిగింది. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి మౌనిక టీం , రెండో బహుమతి శ్రీలత టీం, మూడో బహుమతి పూజ టీం అదేవిధంగా క్రికెట్ విన్నర్స్ టీం నవీన్ టీం, రన్నర్స్ సాయి టీం వాలీబాల్ విన్నర్స్ గోపాల్ టీం, రన్నర్స్ మణికాంత్ టీం. బహుమతులు గెలుచుకోవడం జరిగింది.

# ఘనంగా క్షేత్రగిరి వెంకన్న జాతర


## భక్త జన సంద్రంగా మారిన క్షేత్రగిరి



- **స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్, (ప్రజాస్వరం) :**
మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్, రాజబొల్లారం గ్రామాల పరిధిలోని క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి జాతర మహోత్సవం శనివారం ఘనంగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో క్షేత్రగిరి భక్త జనసంద్రంగా మారింది.ప్రతీ ఏటా సంక్రాంతి మరుసటి రోజైన కనుమ రోజున క్షేత్రగిరిపై జాతర నిర్వహించడం ఆనవాయితి.సంక్రాంతి రోజైన శుక్రవారం స్వామివారి కల్యాణం నిర్వహించగా కనుమ రోజున జాతర సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్తలు బాకరాజు దివాకర్ రావు, ఆలయ ఈవో వెంకన్నల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గణపతి శివశర్మ బృందం ఉదయాన్నే స్వామి వారికి విశేష పూజలు చేశారు. అనంతరం సాముహిక అర్చనలు, పుష్పాలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో పాల్గొనేందుకు మేడ్చల్, శామీర్పేట్ ప్రాంతాలతో పాటు నగర వాసులు, మెదక్, సిద్ధిపేట్, నల్లగొండ జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనంతరం స్వామి వారి పల్లకి సేవ, ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు కుటుంబ సమేతంగా జాతరకు విచ్చేసి సాయంత్రం వరకు గుట్టపై ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. వేల సంఖ్యలో భక్తులు రావడంతో గోవింద నామస్మరణతో క్షేత్రగిరి మార్మోగింది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మేడ్చల్,శామీర్పేట్ లతో పాటు వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బందితో క్షేత్రగిరిపై బందోబస్తు నిర్వహించారు. మేడ్చల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ బందోబస్తును పర్యవేక్షించారు. క్షేత్రగిరి జాతర మహోత్సవాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ధర్మకర్త , ఈవో వెంకన్న, అర్చకులు ఆశీర్వచనాలు అందించారు.

# ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నాగల్ గిద్ద, జనవరి 16 ( ప్రజా స్వరం ) :**
నాగల్ గిద్ద మండలం ఎస్గి గ్రామ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ పాటిల్ గారి తండ్రి పుండ్లిక్ రావు పాటిల్ గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై అయన చిత్రపటానికి నివాళులు అర్పించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సద్దాం, గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ అశోక్ రావు పాటిల్, మాజీ ఎంపీటీసీలు సంతోష్ కుమార్ పాటిల్, అంజిరెడ్డి, నాయకులు రమేష్ పాటిల్, మల్ శెట్టి, మారుతి వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999